దవాఖానలపై కొరడా

- నిర్మల్ జిల్లాలో పది హాస్పిటళ్లపై కేసు
- నిబంధనలు ఉల్లంఘించి వైద్యం అందిస్తున్న వైద్యులు

నిర్మల్ అర్బన్, జూన్ 1 : నిర్మల్ జిల్లాలో వైద్యశాఖ నిబంధనలు ఉల్లంఘించి వైద్యం అందిస్తున్న పది దవాఖానలపై కేసులు నమోదు చేసినట్లు ఎస్ఐ రాజేశ్వర్ తెలిపారు. ఇటీవల నిర్మల్ పట్టణంలోని పలు దవాఖానలపై టీఎస్ఎంసీ బృందాలు దవాఖానల్లో తనిఖీలు నిర్వహించగా ఎంబీబీఎస్ వైద్యులు కాకుండా కిందిస్థాయి వైద్యులు, సిబ్బంది, ఎలాంటి రిజిస్ట్రేషన్ పత్రాలు లేకుండా దవాఖానలను నడుపుతున్నట్లు అధికారుల గుర్తించారు. ఎస్ఎంసీ బృందాలు దీనిపై వివరణ ఇవ్వాలని దవాఖానలకు ఆదేశాలు జారీ చేసింది. వివరణ ఇవ్వడంలో జాప్యం చేయడంతో అధికారులు పూర్తి విచారణ జరిపి శుక్రవారం టీఎస్ఎంసీ బృందం సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అధికారుల ఫిర్యాదు మేరకు మేరకు పది దవాఖానలపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

కేసులు నమోదైన దవాఖానలు

నిర్మల్ పట్టణంలోని పాత బస్టాండ్ ఏరియాలో గల ఖాజా క్లినిక్‌ను నడిపిస్తున్న పి. దస్తగిరి, బుధవార్‌పేట్ కాలనీలోని హీనా డెంటల్ ఆసుపత్రి ఎండీ రజియోద్దీన్, పాత ప్రభుత్వ దవాఖానల దగ్గర గల లక్ష్మీ క్లినిక్ ఏ.రాజేందర్, సోనెల్ లేడీస్ స్పెషలిస్ట్ క్లినిక్ ఈద్గాం క్రాస్ రోడ్ నిర్మల్ అహమెద్, పాత బస్టాండ్‌లోని ఐడియల్ క్లినిక్ ఎంఏ ఖయ్యూ ఖాన్, గంగా బాలాజీ క్లినిక్ ఈద్గాం, డి.స్వామి, ఇమ్రాం హెల్త్ కేర్ గుల్జార్ మార్కెట్, ఇమ్రాన్ ఖాన్, హేమా క్లినిక్ ఈద్గాం, కె.పోశెట్టి, లక్ష్మీ కావేరి విజయ్ ఐకేర్ రమేశ్, లైఫ్ కేర్ క్లినిక్ కమల్ టాకీస్ రోడ్, సయ్యద్ శౌకత్ అలీలపై కేసులను నమోదు చేసినట్లు తెలిపారు.

షెడ్డు నిర్మాణానికి భూమి పూజ

నార్నూర్, జూన్ 1 : ఖైరదట్వా గ్రామంలో సూర్యవంశీ రాజ్‌గోండు మేద్నికర్ పెందోర్ వంశస్తుల ఆరాధ్యదైవమైన పెర్సపేన్ దేవస్థానంలో శనివారం షెడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో ఆదివాసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు పెందోర్ దాదిరావ్, సంతోష్, గ్రామపెద్దలు మడావి తుకారాం, సార్‌మేడి ఆనంద్‌రావు, లింగు, జగ్నునాథ్, నాశికేత్, గ్రామస్తులు పాల్గొన్నారు.

12 నుంచి విద్యుత్ శాఖ ప్రజావాణి

ఎదులాపురం, జూన్ 1 : విద్యుత్ వినియోగదారుల సౌకర్యార్థం ఈ నెల 12వ తేదీ నుంచి ఆదిలాబాద్ సర్కిల్ కార్యాలయంలో ప్రతి బుధవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నట్లు విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజినీరింగ్ జేఆర్ చౌహాన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు కార్యక్రమం కొనసాగుతుందని పేర్కొన్నారు.

పశువుల సంత నిలిపివేత

ఇచ్చోడ, జూన్ 1 : మండల కేంద్రంలో ప్రతి సోమవారం నిర్వహించే పశువుల సంతను బక్రీద్ పండుగ సందర్భంగా, పండగ పూర్తయ్యే వరకు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తాత్కాలికంగా నిలిపి వేస్తున్నట్లు ఇచ్చోడ గ్రామ పంచాయతీ ఈవో సూర్యప్రకాశ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం సంతకు పశువులను తీసుకురావద్దని సూచించారు. ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కోరారు.

బడిబాట కార్యక్రమాన్ని వాయిదా వేయండి

నిర్మల్ అర్బన్, జూన్ 1 : నూతన విద్యాసంవత్సరాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 3వ తేదీ నుంచి ప్రారంభించనున్న బడిబాట కార్యక్రమాన్ని వాయిదా వేయాలని ఎస్టీయూ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు భూమన్న యాదవ్, లక్ష్మణ్ ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున ఎవరూ బయటకు వెళ్లవద్దని అధికారులు హెచ్చరికలు జారీ చేయగా..ఉపాధ్యాయులు బడిబాట పేరుతో బయట తిరగినట్లయితే అస్వస్థతకు గురయ్యే అవకాశం ఉందని ప్రభుత్వం పరిశీలించి బడిబాటను వాయిదా వేయాలని కోరారు.

నర్సరీలో మొక్కలు ఎండిపోకుండా చూడాలి

దిలావర్‌పూర్, జూన్ 1 : నర్సరీలో మొక్కలు ఎండిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపీవో అజీజ్‌ఖాన్ నిర్వాహకులకు సూచించారు. శనివారం న్యూలోలం, దిలావర్‌పూర్, కాల్వ గ్రామాల్లో ఏర్పాటు చేసిన నర్సరీలను ఆయన పరిశీలించారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి శ్రావణ్‌కుమార్, ప్రీతి ఉన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-327724-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములలో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, అసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

బడిబాటకు వేళాయే..

- రేపటి నుంచే కార్యక్రమం
- ఈనెల 19 వరకు కొనసాగింపు
- బడుల బలోపేతమే లక్ష్యం

కేజీబీవీలో చదువుకుంటున్న విద్యార్థినులు

నిర్మల్ అర్బన్, జూన్ 1 : ప్రభుత్వ బడులను బలోపేతం చేయడం, బడిఈడు పిల్లలను గుర్తించి బడిలో చేర్పించడం, విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచడమే లక్ష్యంగా విద్యాశాఖ బడిబాటను నిర్వహించేందుకు కసరత్తు చేస్తున్నది. ఇందుకోసం నిర్మల్ జిల్లాలో జూన్ 3 నుంచి 19వ తేదీ వరకు కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా జూన్ 3 నుంచి గ్రామాలు, మండలాలు, పట్టణ ప్రాంతాల్లో రోజు ఉదయం 7 గంటల నుంచి 11 గంటల వరకు గ్రామాల్లో తిరుగుతూ 11వ తేదీ వరకు విద్యార్థులను పాఠశాలల్లో ఎన్‌రోల్ చేయించనున్నారు. బడిబాట ముఖ్యోద్దేశం ఏమనగా విద్యార్థులకు అందుతున్న విద్య, సౌకర్యాలు, పుస్తకాలు, దుస్తుల పంపిణీ, సన్న బియ్యంతో కూడిన రుచికరమైన భోజనం, అందివచ్చే అవకాశాలను వారి తల్లిదండ్రులకు వివరిస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేలా చర్యలు తీసుకోవడం.నిర్మల్ జిల్లాలో 834 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. కాగా.. బడిబాటను పకడ్బందీగా నిర్వహించేందుకు కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ అధ్యక్షతన విద్యాశాఖ అధికారులతో సమీక్షా సమావేశాలను నిర్వహించి కార్యక్రమ లక్ష్యాలను వివరించింది.

ప్రైవేట్‌కు దీటుగా సర్కారు బడులు

- కేసీఆర్ ప్రభుత్వం ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ బడులను తీర్చిదిద్దింది. ఫలితంగా ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా విద్యార్థులు ర్యాంకులు సాధిస్తున్నారు. నాణ్యమైన విద్యను అందించడంతోపాటు, సన్న బియ్యంతో కూడిన రుచికరమైన భోజనాన్ని పెట్టింది. దీంతో ప్రభుత్వ పాఠశాలలు ప్రారంభమైన కొద్ది రోజులకే అడ్మిషన్‌లు ఫుల్ అంటూ బోర్డులను తగిలేశారు. కేజీబీవీలు, గురుకుల, మైనార్టీ రెసిడెన్షియల్, మోడల్ స్కూల్స్‌లకు విద్యార్థుల సంఖ్య పెరగడంతో కేజీబీవీలు మినహా అన్ని తరగతుల ప్రవేశానికి ప్రభుత్వం ప్రవేశ పరీక్షను నిర్వహిస్తూ మెరిట్ విద్యార్థులను చేర్చుకుంటున్నది. కాగా.. బడిబాట కార్యక్రమాన్ని నిర్లక్ష్యం చేసిన ఉపాధ్యాయులపై శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని డీఈవో రవీందర్‌రెడ్డి తెలిపారు.

షెడ్యూల్ ఇలా..

- తొలిరోజు గ్రామస్థాయిలో గ్రామ సంస్థల సమావేశాలు నిర్వహించాలి. బడిబాట నమోదు డ్రైవ్‌పై చర్చించాలి. బడిఈడు పిల్లలను పాఠశాలలో నమోదు చేయడానికి ప్రతిజ్ఞ చేయాలి.
- పిల్లల ఇంటికి వెళ్లి విద్యార్థులను గుర్తించాలి.
- పిల్లలు ప్రభుత్వ పాఠశాలలో చేరే విధంగా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలి.
- విద్యార్థుల హాజరు శాతం పెంచేలా చూడాలి.
- అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించాలి.
- ఐదేండ్లలోపు చిన్నారులను గుర్తించి అంగన్‌వాడీల్లో చేర్పించాలి.
- 12-19వ తేదీ వరకు రోజు ప్రగతిని వివరించడానికి గ్రామసభను నిర్వహించాలి.
- చివరి రోజు ఉదయం 7 నుంచి 9 గంటల వరకు క్రీడా దినోత్సవాన్ని నిర్వహించాలి. క్రీడాకారులు, విద్యార్థులకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, ఫుట్‌బాల్ వంటి వివిధ క్రీడలను నిర్వహించాలి.

బడీడు పిల్లలను పాఠశాలలో చేర్పించాలి

ఇచ్చోడ : సిరికొండలో మాట్లాడుతున్న ఎంపీడీవో బాల గంగాధర్

ఇచ్చోడ : మాట్లాడుతున్న ఎంపీడీవో లక్ష్మణ్

ఇచ్చోడ, జూన్ 1 : బడీడు పిల్లలను పాఠశాలలో చేర్పించాలని ఎంపీడీవో లక్ష్మణ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని తహసీల్ కార్యాలయంలో, ప్రధానోపాధ్యాయులు, ఆదర్శ కమిటీ సభ్యులు, కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. పాఠశాలల్లో చేపడుతున్న మరమ్మతు పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ తుకారాం, ఎంఈవో ఉదయ్‌రావ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సిరికొండలో...

సిరికొండలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు, ఆదర్శ కమిటీ సభ్యులు, కార్యదర్శులతో ఎంపీడీవో బాల గంగాధర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏకరూపు దుస్తులు గడువులోగా కుట్టాలన్నారు. సమావేశంలో తహసీల్దార్ విజయ్‌కుమార్, ఎంపీవో సంతోష్ కుమార్, ఏఎస్ఐ రమేశ్, కాంప్లెక్స్ హెచ్ఎం సునీల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విజయవంతం చేయాలి

బోథ్, జూన్ 1 : బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సోనాల ఎంపీపీఎస్ ప్రధానోపాధ్యాయుడు మధుసూదన్ అన్నారు. శనివారం సోనాల ఎంపీపీఎస్ పాఠశాలలో బడిబాటపై సమావేశం నిర్వహించారు. గ్రామంలో ఏఏపీసీ చైర్మన్, సభ్యులు, ఉపాధ్యాయులు, ఏడబ్ల్యూటీ, తల్లిదండ్రులతో కలిసి ర్యాలీ తీశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, సభ్యులు పాల్గొన్నారు.

బోథ్ : మాట్లాడుతున్న ప్రధానోపాధ్యాయుడు మధుసూదన్

హరితహారానికి సిద్ధం కావాలి

మాట్లాడుతున్న ఏపీవో భీంరావ్

ఇచ్చోడ, జూన్ 1 : హరితహారం మొక్కలు నాటేందుకు సిద్ధంగా ఉండాలని సిరికొండ ఏపీవో భీంరావ్ అన్నారు. శనివారం సిరికొండలోని మండల పరిషత్ కార్యాలయంలో టీఏలు, ఎఫ్ఏలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలు కురువక ముందే మొక్కలు ఎక్కడ నాటలో ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. వర్షం కురిసిన వెంటనే మొక్కలు నాటాలని సూచించారు. సమావేశంలో టీఏలు సుభాష్, రవి, కృష్ణ, అమర్‌సింగ్, ఎఫ్ఏలు ఈశ్వర్, శంకర్ పాల్గొన్నారు.

రైతాంగం ఆనందంగా ఉండాలి

సత్యనారాయణ స్వామి వ్రత పూజలు చేస్తున్న జోగు రామన్న రమాదేవి దంపతులు

ఎదులాపురం, జూన్ 1 : వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పశుసంపదతో పాటు రైతాంగం ఆనందంగా ఉండాలని మాజీమంత్రి జోగు రామన్న కోరారు. ఇటీవల మహారాష్ట్రలోని పండర్‌పూర్ విఠలేశ్వర స్వామిని దర్శించుకొన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని శాంతినగర్‌లోని తన నివాసంలో సతీమణి రమాదేవితో కలిసి సత్యనారాయణ వ్రతాన్ని ఆచరించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు.

నర్సింగ్ విద్యార్థి ఆత్మహత్యాయత్నం

ఎదులాపురం, జూన్ 1 : రిమ్స్‌లోని నర్సింగ్ కళాశాలలో మూడో సంవత్సరం అభ్యసిస్తున్న విద్యార్థి గురువారం రాత్రి హాస్టల్లో నిద్రమాత్రలు మింగి ఆత్మహత్యాయత్నం చేసుకున్న సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ప్రస్తుతం ఆమె రిమ్స్‌లో చికిత్స పొందుతుంది. ప్రాణాలకు ఎలాంటి అపాయం లేదని వైద్యులు స్పష్టం చేశారు. ఈ విషయంలో నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ అనిత విచారణ చేపడుతున్నారు. ఆత్మహత్యాయత్నానికి గల కారణం తెలియాల్సి ఉందన్నారు.

ఉరేసుకొని ఒకరి ఆత్మహత్య

సోన్, జూన్ 1: నిర్మల్ మండలం ఎల్లపెల్లి గ్రామానికి చెందిన గుంజ నర్సయ్య (55) శనివారం ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు నిర్మల్ రూరల్ ఎస్ఐ సాయికుమార్ తెలిపారు. ఆయన వివరాల ప్రకారం... నర్సయ్య ఆర్థిక పరిస్థితి బాగలేకపోవడంతో కుటుంబాన్ని పోషించలేక, ఆరోగ్యం కోసం చికిత్స చేయించుకునేందుకు డబ్బులు లేక మానసికంగా ఒత్తిడికి గురై ఇంటి పక్కన ఉన్న చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

గుడుంబా స్థావరాలపై దాడులు

గుడుంబా విక్రయిస్తున్న వారిని పట్టుకున్న ఎక్సైజ్ అధికారులు

ఖానాపూర్ రూరల్, జూన్ 1: ఎక్బాల్‌పూర్, గోసంపల్లి, బీర్నంది, కొమ్ముతండా, సత్తనపెల్లి గ్రామాల్లో గుడుంబా తయారు చేస్తున్న స్థావరాలపై శనివారం ఎక్సైజ్ అధికారులు దాడులు చేశారు. 18 లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకొని 2600 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేశారు. ఇందులో ఆరుగురిపై కేసు నమోదు చేసి నలుగురిని అరెస్ట్ చేశారు. కార్యక్రమంలో ఎక్సైజ్ డీపీఈవో రాజాక్, ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ అక్బర్ హుస్సేన్, ఎస్ఐలు వసంత్, సింధు, నిర్మల పాటిల్, సిబ్బంది పాల్గొన్నారు.

అనుమానాస్పద మృతదేహం లభ్యం

బాసర, జూన్ 1 : బాసరలోని రైల్వే స్టేషన్ జియో టవర్ వద్ద శనివారం మృతదేహం లభ్యమైంది. ముళ్లపొదల్లో గుర్తుపట్టలేని విధంగా మృతదేహం పూర్తిగా కాలిపోయింది. స్థానికులు తెలిపిన సమాచారంతో పోలీసులు అక్కడి చేరుకున్నారు. భైంసా ఏఎస్పీ కాంతిలాల్, ముధోల్ సీఐ మల్లేశ్, బాసర ఎస్ఐ గణేశ్ సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. డాగ్‌స్క్వాడ్, ఫోరెన్సిక్ నిపుణులతో దర్యాప్తు చేయిస్తున్నారు. మృతదేహం వివరాలు ఇంకా తెలియలేదు. పూర్తి వివరాలు తెలుసుకొని సంఘటనకు కారణమైన నిందితులను త్వరలోనే పట్టుకుంటామని ఏఎస్పీ కాంతిలాల్ తెలిపారు.

పరిసరాలు శుభ్రంగా ఉంచాలి

నర్సాపూర్(జీ), జూన్ 1: ప్లాస్టిక్ గ్లాసులను వాడినా, రోడ్లపై పరేసిన చర్యలు తీసుకుంటామని ఎంపీవో శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మండల కేంద్రంలోని ఫంక్షన్ హాల్స్‌లకు ప్లాస్టిక్ వ్యర్థాలను బయట వేయకూడదని తెలుపుతూ నోటీసులు జారీ చేశారు. స్థానికంగా గల వైన్స్ చుట్టు పక్కల చెత్తను వేయడంతో రూ.500 ఫైన్ విధించారు. ఆయన వెంట పంచాయతి కార్యదర్శి వీణ ఉన్నారు.

హోటల్ పరిసరాలు శుభ్రంగా ఉంచాలి

నిర్మల్ అర్బన్, జూన్ 1 : నిర్మల్‌లోని ఏఎన్ రెడ్డి కాలనీ కమాన్ వద్ద గల గ్రిల్ హోటల్ పరిసరాలు శుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలని కాలనీ వాసులు శనివారం మున్సిపల్ కమిషనర్ సీవీఎన్ రాజుకు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ కమాన్ వద్ద గల హోటల్ చుట్టుపక్కల పారిశుధ్యం లోపించి దుర్గంధం వెదజల్లుతుందని, కుళ్లిన ఆహార పదార్థాలను చుట్టుపక్కల పడేయడంతో దోమలు, ఈగలు వ్యాపించి రోగాల బారిన పడే అవకాశాలు ఉన్నాయని తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

కాలిపోయిన ఇల్లుతో పాటు సామగ్రి పరిశీలిస్తున్న ఆర్ఐ మెప్రం లక్ష్మణ్

ఇంద్రవెల్లి, జూన్ 1: అంజి గ్రామంలో గారుళే శివాజీ, రాజేశ్వర్‌కు చెందిన ఇల్లు విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో దగ్ధమయ్యాయి. శనివారం ఆర్ఐ మెప్రం లక్ష్మణ్ అంజి గ్రామాన్ని సందర్శించి కాలిపోయిన ఇళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గారుళే శివాజీ, రాజేశ్వర్‌కు చెందిన ఇంట్లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కావడంతో పశువుల కొట్టంతో పాటు పశువుల చొప్పకు, ఇంటికి మంటలు అంటుకోవడంతో ఇల్లు దగ్ధమయ్యాయి. ఇంట్లో ఉంచి పత్తి విత్తనాలు, నిత్యావసర సరుకులు కాలిపోయాయి. దీంతో శివాజీకి రూ.13,600లు, రాజేశ్వర్‌కు రూ.17,800 ఆర్థిక నష్టం జరిగిందన్నారు. జరిగిన నష్టం గురించి జిల్లా అధికారులకు నివేదికలు పంపించడం జరుగుతుందన్నారు. బాధితులకు న్యాయం చేయడానికి కృషి చేస్తామని తెలిపారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

కుంటాల: నాలం శ్రీనివాస్ కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మున్సిపల్ చైర్మన్

నిర్మల్ అర్బన్/కుంటాల, జూన్ 1 : మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి వ్యక్తిగత సహాయకుడు నాలం శ్రీనివాస్ తల్లి భోజవ్వ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న నిర్మల్ మున్సిపల్ చైర్మన్ గంద్రత్ ఈశ్వర్, పలువురు నాయకులు శనివారం ఓలాలోని ఆయన నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఇక్కడ కౌన్సిలర్లు పూదరి రాజేశ్వర్, నరహరి, మాజీ కౌన్సిలర్ పతికె శ్రీను, పాకాల రాంచందర్, మోకుదెబ్బ జాతీయ అధ్యక్షుడు అమరవేణి నర్సాగౌడ్, బీసీ సంక్షేమ సంఘం నిర్మల్ జిల్లా అధ్యక్షుడు అనుముల భాస్కర్, దీకొండ పద్మనాభం, మోకుదెబ్బ జిల్లా నాయకులు శరత్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్ ఉన్నారు.


నిర్మల్ అర్బన్: కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న నాయకులు

జాతీయ స్థాయి ఒలింపియాడ్‌లో విద్యార్థిప్రతిభ

సూర్యతేజను సన్మానిస్తున్న పాఠశాల సిబ్బంది

నర్సాపూర్(జీ), జూన్ 1: మండల కేంద్రానికి చెందిన గడ్డం రవీందర్ లక్ష్మి దంపతుల కుమారుడు సూర్యతేజ నేషనల్ సెమ్స్ ఒలింపియాడ్ ఫౌండేషన్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన 2024 పోటీ పరీక్షలో జాతీయ స్థాయిలో 3వ ర్యాంకు సాధించాడు. విద్యార్థి విజయ హైస్కూల్ నిర్మల్‌లో ఆరో తరగతి పూర్తి చేశాడు. పాఠశాల యాజమాన్యం విద్యార్థిని తల్లిదండ్రులను ఘనంగా సన్మానించారు. ఫౌండేషన్ వారు రూ.10వేల ప్రోత్సాహక బహుమతి అందజేశారు. అలాగే విద్యార్థిని గ్రామస్తులు అభినందించారు.

రేపటి నుంచి బడిబాట

మాట్లాడుతున్న ఎంఈవో వాటోలి ముత్యం

కుంటాల, జూన్ 1 : ఈ నెల 3 నుంచి 11 వరకు బడిబాట కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని ఎంఈవో వాటోలి ముత్యం అన్నారు. శనివారం మండల విద్యావనరుల కేంద్రంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అందే ఉచిత పుస్తకాలు, ఇతర సదుపాయాల గురించి ప్రచారం చేయాలని సూచించారు. గ్రామాల్లో అర్హత గల పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలని, 5 సంవత్సరాల పిల్లలను అందుబాటులో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ప్రవేశం కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ లక్ష్మీవిశారద, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సక్రపు గజేందర్, పంచాయతీ కార్యదర్శి రాజబాపు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బ్యాంకు సేవలు సద్వినియోగం చేసుకోవాలి

ఖానాపూర్ టౌన్, జూన్ 1: ఖానాపూర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన కెనరా బ్యాంక్ సేవలను వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్మన్ రాజురా సత్యం అన్నారు. శనివారం పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన కెనరా బ్యాంకును ప్రారంభించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ కావలి సంతోష్, నాయకులు దయానంద్, సంతోష్, సురేశ్, షబ్బీర్ పాషా, సత్యం, బ్యాంకు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కెనరా బ్యాంకును ప్రారంభిస్తున్న చైర్మన్ సత్యం

జిల్లా వాసులకు సేవలు చేయడం అదృష్టం

డీఎంహెచ్‌వో రాథోడ్ నరేందర్‌కు సన్మానిస్తున్న ఉద్యోగ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు

ఎదులాపురం, జూన్ 1 : నా జిల్లావాసులకు వైద్య సేవలు అందించడం అదృష్టంగా భావిస్తున్నానని డీఎంహెచ్‌వో నరేందర్ రాథోడ్ అన్నారు. డీఎంహెచ్‌వోగా బాధ్యతలు చేపట్టి శనివారానికి నాలుగేండ్లు పూర్తి చేసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కార్యాలయంలో అధికారులు, సిబ్బంది పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు. ఇందులో శ్రీకాంత్‌రెడ్డి, గంగారెడ్డి, కిరణ్, ఇంద్రవేణి, చైతన్య, సునీత, ప్రభాకర్, శ్రీనివాస్, అనిల్, రమణ ఉన్నారు.

ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో...

తెలంగాణ వైద్య ప్రజారోగ్య ఉద్యోగుల సంఘం హెచ్(1) ఆధ్వర్యంలో డీఎంహెచ్‌వో నరేందర్ రాథోడ్‌కు పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు. కార్యక్రమంలో ఎన్‌సీడీ కార్యక్రమ అధికారి శ్రీధర్, సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బండారి కృష్ణ, రఘురాం, నాయకులు ప్రమోద్‌కుమార్, హరీశ్ కుమార్, సచిన్, వివేక్, రమేశ్, విజయ్, నాగభూషణం పాల్గొన్నారు.

కారు డ్రైవర్ పై చీటింగ్ కేసు నమోదు

ఎదులాపురం, జూన్ 1 : ఆదిలాబాద్‌లోని రవీంద్రనగర్‌కు చెందిన జాదవ్ సోమేశ్వర్ ఈ నెల 30వ తేదీన టెట్ పరీక్ష రాసి హైదరాబాద్ నుంచి ఆదిలాబాద్ రూరల్ మండలం చిందరిఘనాపూర్ చెందిన యువరాజ్ కారులో ఆదిలాబాద్‌కు వస్తున్నాడు. సోమేశ్వర్‌కు మాయమాటలు చెప్పి అతని వద్ద ఉన్న డబ్బులు, బ్యాగు ,బంగారం తీసుకుంటాడు. ఈ క్రమంలో ఆదిలాబాద్ రిమ్స్ సమీపంలోకి వచ్చే సరికి యువరాజ్ నడుపుతున్న కారును జాదవ్ సోమేశ్వర్‌కు ఇచ్చి అడ్డవద్ద వదిలిపెట్టి రావాలని చెబుతాడు. జాదవ్ సోమేశ్వర్ కారునుఅడ్డవద్ద దింపి వచ్చే సరికి యువరాజ్ అక్కడ కనబడడు. యువరాజ్‌కు ఫోన్ చేసిన సమధానం ఇవ్వక పోవడంతో శనివారం టూ టౌన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యప్తు చేస్తున్నట్లు టూ టౌన్ సీఐ అశోక్ తెలిపారు.

దరఖాస్తులు సమర్పించాలి

ఎదులాపురం, జూన్ 1 : 2024-25 విద్యా సంవత్సరం పాఠ్య పుస్తకాల విక్రయానికి అనుమతికి ఆసక్తి గల దుకాణాదారులు దరఖాస్తులు సమర్పించాలని డీఈవో ప్రణీత ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఏడాదికి చెందిన వ్యాట్ లైసెన్స్, కమర్షియల్ ట్యాక్స్, క్వార్టర్ల రిటర్న్ టర్నోవర్ ట్యాక్స్, ఆడిట్ రిపోర్ట్స్, జీఎస్టీ 2021-22, 2022-23, 2023-24తో పాటు (జిల్లా విద్యాశాఖధికారి ఆదిలాబాద్)పేరిట రూ.డీడీ దరఖాస్తు ఫారముతో ఈ నెల 6వ తేదీ సాయత్రం 5 గంటలలోపు సమర్పించాలని పేర్కొన్నారు.

బాధ్యతలు స్వీకరించిన ఏపీవో

నర్సాపూర్(జీ), జూన్ 1: మండల కేంద్రంలోని ఎన్ఆర్ఈజీఏ కార్యాలయంలో ఏపీవో సీహెచ్ జగన్నాథ్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేసిన ఏపీవో సుగుణ శుక్రవారం ఉద్యోగ విరమణ పొ